ఏపీలో వచ్చే జనవరిలో ‘తల్లికి వందనం’ పథకం అమలు | 1

నారద వర్తమాన సమాచారం

ఏపీలో ‘తల్లికి వందనం’ రూ.15,000.. జనవరి నెలలోనే

ఏపీలో వచ్చే జనవరిలో ‘తల్లికి వందనం’ పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.స్కూళ్లు,కాలేజీలకు వెళ్లే విద్యార్థులందరికీ ఈ పథకం వర్తించనుంది. ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికీ రూ.15 వేల చొప్పున ఇస్తామని టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించింది.ఇందుకు రూ.12 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా.

అలాగే రూ.20 వేల లబ్ధి చేకూర్చే ‘అన్నదాత సుఖీభవ’ను మార్చి/ఏప్రిల్లో అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.